
సాక్షి బాపట్ల


బుధవారం, 11, అక్టోబర్, 2023

I



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద మంగళవారం 3007 క్యూసెక్కులు విడుదల చేశారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం మంగళవారం 526.00 అడుగుల వద్ద ఉంది. ఎడమ కాలువకు 6,097 క్యూసెక్కులు విడుదలవుతోంది.

ప్రత్యేక అలంకరణలో సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి



పిడుగురాళ్ల: నాగుల గుడి దేవస్థానం నందు మంగళవారం శ్రీ సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామికి ప్రత్యేక అలంకరణ చేశారు.

న్యూస్‌రీల్

13న ఈపీఎఫ్ఓ పెన్షన్ అదాలత్

గుంటూరు ఎడ్యుకేషన్: గుంటూరు కృష్ణనగర్‌లోని భవిష్యనిధి ప్రాంతీయ కార్యాలయంలో ఈనెల 13న పెన్షన్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు పీఎఫ్ కార్యాలయ వర్గాలు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపాయి. కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలోని పీఎఫ్ పెన్షనర్లు ఫిర్యాదులను నేరుగా భవిష్యనిధి కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్న పెన్షన్ అదాలత్‌లో సమర్పించవచ్చని వివరించాయి. వ్యక్తిగతంగా హాజరు కాలేని వారు ఆన్‌లైన్, వాట్సాప్, వెబ్ మార్గాల ద్వారా పంపవచ్చని సూచించాయి. ro.guntur@epfindia.gov.inతో పాటు వాట్సాప్ నంబరు 94946 57469కు పంపాలని తెలిపారు. ల్యాండ్‌లైన్ నంబర్లు 0863-2344106, 2232921 నంబర్లో సంప్రదించాలని పేర్కొన్నారు. అదే విధంగా వెబ్ ఎక్స్ ఐడీ 26420864069, పాస్‌కోడ్ epfo@1234 ద్వారా లాగిన్ కావాలని తెలిపారు. పీఎఫ్ పింఛన్‌దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ద్విభాషా పాఠ్య పుస్తకాలతో విద్యార్థుల సమగ్రాభివృద్ధి



గుంటూరు ఎడ్యుకేషన్: ద్విభాషా పాఠ్య పుస్తకాలు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి దోహదపడతాయని సమగ్ర శిక్ష రాష్ట్ర పరిశీలకుడు షేక్ అబ్దుల్ ఘనీ పేర్కొన్నారు. చౌత్రా సెంటర్లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను మంగళవారం సందర్శించిన అబ్దుల్ ఘనీ ఉర్దూ మాధ్యమంలో చదువుతున్న విద్యార్థినుల్లో అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ద్విభాషా పాఠ్య పుస్తకాలతో ఎంతో మేలు ఉంటుందని వివరించారు. మన బడి నాడు-నేడు ద్వారా ప్రభుత్వం సకల హంగులతో ఆధునికీకరించిన పాఠశాలలతో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు పడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు విద్యార్థులందరికీ చేరుకునే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు నూరుశాతం హాజరయ్యేలా చూడటంతో పాటు జగనన్న గోరుముద్ద ప్రతి ఒక్కరూ స్వీకరించేలా పర్యవేక్షించాలని సూచించారు. ఆయన వెంట ఉర్దూ డీఐ షేక్ ఎండీ ఖాసిం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.విజయలక్ష్మి, సీనియర్ ఉపాధ్యాయిని జుబేదా బేగం ఉన్నారు.

నేడు జెడ్పీలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం

గుంటూరు ఎడ్యుకేషన్: గుంటూరు జిల్లా మహిళాభివృద్ధి-శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10.30 గంటలకు జెడ్పీ సమావేశ మందిరంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొననున్నారు.

రేపు 5కే రన్



గుంటూరు వెస్ట్ (క్రీడలు) : రాజు అండ్ రవి ఓపెన్ 5కే రన్ పోటీలు ప్రజలకు చాలా ఉపయోగమని డీఎస్ఏ చీఫ్ కోచ్ జి.వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక బీఆర్ స్టేడియంలో మంగళవారం నరాలశెట్టి రవి కుమార్, మంతెన రాజుతో కలిసి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గురువారం ఉదయం ఈ పరుగు పోటీలు నిర్వహిస్తామన్నారు. దీనికి సంబంధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ పరుగును స్టేడియంలోనే ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్ సంఘం ప్రధాన కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు టౌన్ హాలులో బంగారు తల్లి కార్యక్రమం

నరసరావుపేట: స్థానిక టౌన్ హాలులో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు బంగారుతల్లి హిమోగ్లోబిన్ ప్రోగ్రెస్ కార్డు ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు సమాచార పౌరసంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దీప్తి మంగళవారం వెల్లడించారు. దీనిలో జిల్లా ఇన్‌చార్జి మంత్రితో పాటు మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు.

ఆనందం అతిశయిల్లు

- రేపు సామర్లకోట వేదికగా సీఎం జగన్ చేతుల మీదుగా ఇళ్ల ప్రారంభోత్సవం
- అదేరోజు వేటపాలెంలో జగనన్న మోడల్ కాలనీ ప్రారంభం
- వేటపాలెం ప్రాజెక్టు ఖరీదు రూ.509.4 లక్షలు
- ఇళ్ల నిర్మాణానికి రూ.3.36 కోట్లు పొదుపు సంఘాల ద్వారా రుణాలు
- మౌలిక వసతుల కల్పనకు రూ.2.28 కోట్ల ఖర్చు

వేటపాలెం: పేదల కలల లోగిళ్లు కళ్లెదుట సాక్షాత్కారమయ్యాయి. ఆనందాతిశయాలతో లబ్ధిదారుల నయనాలు మెరిశాయి. పలు చోట్ల జగనన్న లేఅవుట్లలో సుందర భవంతులు గృహ ప్రవేశాలకు సిద్ధమయ్యాయి. బాపట్ల జిల్లాలోని 19 మండలాల్లో ప్రభుత్వం 31,167 గృహాలను మంజూరు చేసింది. వాటిల్లో దాదాపు 11 వేల గృహాల నిర్మాణం పూర్తయింది. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశలో ఐదు లక్షల గృహాలను తూర్పుగోదావరి జిల్లా సామర్లకోట నుంచి గురువారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించనున్నారు. అందులో వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం-2 మోడల్ జగనన్న కాలనీలోని ఇళ్లు కూడా ఉండడం విశేషం. ఇక్కడ ఇళ్లను ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, కలెక్టర్ రంజిత్‌బాషా ఉన్నతాధికారులు ప్రారంభించనున్నారు. వేటపాలెం మండలంలోని చల్లారెడ్డిపాలెం-2, దేశాయిపేట-1, రామన్నపేట, పుల్లరిపాలెం ప్రాంతాల్లో మోడల్ కాలనీలు నిర్మితమయ్యాయి. చల్లారెడ్డిపాలెం-2లోని 283 గృహాలు గురువారం ప్రారంభం కానున్నాయి.

డ్వాక్రా సంఘాల మహిళలకు సహకారం..

ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలం మంజూరు చేసి ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇంటి నిర్మాణం కోసం రూ.1.80 లక్షలు ప్రోత్సాహకం అందించింది. అయితే లబ్ధిదారులు అన్ని వసతులతో ఇల్లు నిర్మించుకునేందుకు వీలుగా అదనంగా డ్వాక్రా సంఘాల ద్వారా మరో రూ.35 వేలు అతి తక్కువ వడ్డీకి రుణంగా మంజూరు చేసింది. మండల పరిధిలో ఇలా 940 మంది లబ్ధిదారులు రూ.3.36 కోట్ల రుణం అందుకున్నారు.



చల్లారెడ్డిపాలెం-2 జగనన్న మోడల్ కాలనీ



ప్రతి ఇంటి ముందూ మంచినీటి కుళాయి



కాలనీలో నిర్మించిన అంతర్గత రోడ్డు

మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట..

జగనన్న మోడల్ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. నీటి వసతి, రోడ్లు, విద్యుత్, సౌకర్యాల కోసం రూ.కోట్లు ఖర్చుచేసింది.

ఉచితంగా విద్యుత్ మీటర్లు

జగనన్న కాలనీల్లోని ప్రతి ఇంటికీ ఉచితంగా విద్యుత్ మీటర్లు బిగిస్తున్నారు. ఈ పనిలో ఆ శాఖ సిబ్బంది నిమగ్నమయ్యారు. దీని కోసం ఒక్కో ఇంటికి ప్రభుత్వం రూ.2 వేల చొప్పున ఖర్చు చేస్తోంది. ఒక్కో ఇంటికి బోర్డుతోపాటు, మీటరు, విద్యుత్తు స్తంభం నుంచి ఇంటి వరకు అవసరమైన వైరు, ఇతర సామగ్రినీ ఉచితంగా అందిస్తోంది.

'ఇల్లు'వెత్తు నిదర్శనం

పేదల సొంతింటి కలను ప్రభుత్వం సాకారం చేసింది. ఎన్నోఏళ్ల కలలను నెరవేర్చింది. అందరికీ-జగనన్న ఇళ్ల పథకంలో భాగంగా ఉచితంగా స్థలాలు ఇవ్వడమే కాకుండా ఇళ్లను నిర్మించి కొత్త ఊళ్లనే ఆవిష్కరించింది. దీనికి సజీవ సాక్ష్యాలు ఈ చిత్రాలే.. ఇవి వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం-2 లేఅవుట్‌లోని జగనన్న మోడల్ కాలనీ దృశ్యాలు. ఇక్కడ మొత్తం 283 ఇళ్లను సుందరంగా నిర్మించారు. వీటిల్లోకి ఈనెల 12న లబ్ధిదారులు గృహప్రవేశం చేయనున్నారు. ఫలితంగా సర్వత్రా ఆనందోత్సాహాలు వెల్లువెత్తుతున్నాయి.

చల్లారెడ్డిపాలెంలో మౌలిక వసతుల కోసం నిధులు ఇలా..	
వసతి	నిధులు రూపాయల్లో
తాత్కాలిక బోరునీటి వసతి	10,00,000
విద్యుత్	75,00,000
ప్రతి ఇంటికీ మంచినీరు	93,00,000
అంతర్గత రోడ్లు	38,25,000
ఇంకుడు గుంతల నిర్మాణం	12,60,000
మొత్తం	2,28,95,000

కలెక్టర్ పరిశీలన

ప్రభుత్వం పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కృషిచేస్తోందని కలెక్టర్ పి.రంజిత్‌బాషా పేర్కొన్నారు. వేటపాలెం మండలం బచ్చులవారిపాలెం వెళ్లే రోడ్డులోని చల్లారెడ్డిపాలెం-2 జగనన్న కాలనీని కలెక్టర్ అధికారులతో కలసి మంగళవారం పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడారు. ఆర్థిక సహాయం, రుణాల పంపిణీ, కాలనీలో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 12న తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటలోని జగనన్న కాలనీ నుంచి ఇళ్లను ప్రారంభిస్తున్నారని చెప్పారు. అదే రోజున ఇక్కడ కూడా కాలనీని ప్రారంభిస్తున్నట్లు వివరించారు. ఈ కాలనీలో 303 మంది లబ్ధిదారులకు ఇంటి స్థలాలు పంపిణీ చేశామని, 283 ఇళ్లు పూర్తయ్యాయని వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్డీఓ పి.సరోజిని, గృహనిర్మాణ శాఖ పీడీ ప్రసాద్, డీఆర్డీఏ పీడీ బి.అర్జున రావు, డ్వామా పీడీ వై.శంకర్ నాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బెనహర్, పీఆర్ ఎస్ఈ హరే రామకృష్ణ, గృహనిర్మాణ శాఖ డీఈ గోవింద రెడ్డి, ఎంపీడీవో రూతమ్మ పాల్గొన్నారు.



జగనన్న కాలనీని పరిశీలిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

ఆధ్యాత్మిక కేంద్రంగా చిలకలూరిపేట

- పురుషోత్తమపట్నంలో రూ.2.50 కోట్లతో టీటీడీ కల్యాణ మండపం
- రూ.75 లక్షలతో వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణాలు
- నిర్మాణాలకు ఐదు ఎకరాల భూమి కేటాయింపు
- దాతల వాటాగా రూ. 68.75 లక్షలు మా కుటుంబం చెల్లించింది
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని

చిలకలూరిపేట: గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా చిలకలూరిపేటను అభివృద్ధి చేసేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. పట్టణ పరిధిలోని పురుషోత్తమ పట్నంలో ఐదెకరాల దేవదాయశాఖ భూమిలో టీటీడీ కల్యాణ మండపం, వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులు అతి త్వరలో ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని మంత్రి విడదల రజిని మంగళవారం పరిశీలించారు. అధికారులు స్థలానికి సంబంధించిన వివరాలు, నిర్మాణ పనుల వివరాలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాపట్ల జిల్లా చీరాల మండలం వాడరేవు గ్రామంలోని కోదండరామస్వామి ఆలయానికి సంబంధించిన దేవదాయశాఖ భూములు పురుషోత్తమపట్నంలో ఐదెకరాలు ఉన్నాయని చెప్పారు. ఇక్కడే టీటీడీ కల్యాణ మండపం, వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ భూమిని దేవదాయ శాఖ నుంచి టీటీడీకి బదలాయిస్తూ ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని వెల్లడించారు. ఆ వెంటనే టీటీడీ పాలక మండలి ఆలయ నిర్మాణానికి రూ.75 లక్షలు, కల్యాణ మండప నిర్మాణానికి రూ. 2.50 కోట్లు మంజూరు చేసిందని పేర్కొన్నారు.



ప్రతిపాదిత స్థలంలో నిర్మాణ పనుల ప్లాన్ పరిశీలిస్తున్న మంత్రి విడదల రజిని

టీటీడీ చైర్మన్‌కు డీడీలు అందజేత..

నిర్మాణాలకు సంబంధించి దాతల వాటాగా చెల్లించాల్సిన 20 శాతం నిధులు రూ.68.75 లక్షలను తమ కుటుంబం తరఫున చెల్లించామని మంత్రి రజిని వివరించారు. టీటీడీ, శ్రీవాణి ట్రస్టుల పేరుతో తన భర్త కుమారస్వామి సంబంధిత డీడీలను చెల్లించారని పేర్కొన్నారు. తమ కుటుంబ సభ్యులు ఆ డీడీలను నాలుగు రోజుల కిందట తిరుమలకు వెళ్లి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి అందజేశారని వెల్లడించారు. అతి త్వరలో ఇక్కడ టీటీడీ కల్యాణ మండపం, వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వివరించారు. ఇదే పురుషోత్తమపట్నంలో ఏకంగా రూ.3 కోట్ల వ్యయంతో వేణుగోపీనాథ స్వామి ఆలయాన్ని ఇప్పటికే నిర్మించినట్లు తెలిపారు. దీని కోసం ప్రభుత్వం నుంచి రూ.1.50 కోట్లు, టీటీడీ నుంచి మరో రూ.1.50 కోట్ల నిధులు వెచ్చించినట్లు వివరించారు. బొప్పూడి కొండపై ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకూ ప్రభుత్వం నుంచి రూ.30 లక్షల వరకు ప్రత్యేక నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. అదే గ్రామంలో కొండ కింద చెన్నకేశవస్వామి, శివాలయాల అభివృద్ధికీ రూ.కోటి మంజూరయ్యాయని తెలిపారు. కొండవీడు అభివృద్ధి పనుల్లో భాగంగా అత్యంత వైభవంగా, పురాతన కళ ఉట్టి పడేలా లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని తమ ప్రభుత్వం అభివృద్ధి చేసిందని తెలిపారు. చెంఘీజ్‌ఖాన్‌పేట గ్రామంలో వెన్నముద్ద వేణుగోపాలస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకూ నిధులు మంజూరయ్యాయని వివరించారు. నియోజకవర్గాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయడంలో తన వంతు కృషి చేశానని వెల్లడించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు విడదల గోపీనాథ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్ర ప్రసాద్, మాజీ చైర్మన్లు విడదల లక్ష్మీనారాయణ, బత్తినేని శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, నాయకులు తోట రామచంద్రప్రసాద్, బైరా వెంకటకృష్ణ, తోట బ్రహ్మస్వాములు, రెవెన్యూ, దేవదాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ మెరుగైన వైద్యం

కలెక్టర్ రంజిత్‌బాషా

చీరాల: పేదలందరికీ మెరుగైన వైద్యాన్ని ఉచితంగా అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు. మంగళవారం చీరాల రూరల్ మండలంలోని ఈపూరుపాలెం గ్రామ పంచాయతీలోని సచివాలయం-3 పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరికీ ఇంటి వద్దకే వైద్య సేవలను అందించాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఆరోగ్యవంత సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో అడుగులు వేస్తోందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాల్లో పరీక్షలతోపాటు ఉచితంగా మందులు అందిస్తున్నట్టు వెల్లడించారు. అనంతరం వైద్యశిబిరం జరిగిన తీరును పరిశీలించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, మండల ప్రత్యేక అధికారి షేక్ అబ్దుల్ సత్తార్, తహసీల్దార్ ప్రభాకరరావు, ఎంపీడీఓ కె.నేతాజీ, వైద్యాధికారిణి శ్రీదేవి, పార్టీ నాయకులు అసాది అంకాలరెడ్డి, కావూరి రమణారెడ్డి, బోయిన కేశవులు, బిట్రా శ్రీనివాసరావు, నల్లబోతుల రాజ్‌కుమార్, బుర్ల సాంబశివరావు, నాదెండ్ల కోటేశ్వరరావు, బండారు శివపార్వతి, శీలం వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఈపూరుపాలెంలో రోగులకు ఉచితంగా మందులు అందిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

కుంకలమర్రులో..

కారంచేడు: గ్రామాల్లోని పేద ప్రజలకు అవసరమైన ఉచిత వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా సహకారశాఖాధికారి కేవీ రామారావు అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని కుంకలమర్రు గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి జబ్బులకైనా ప్రభుత్వమే ఉచితంగా మంచి వైద్యంతో పాటు, నాణ్యమైన మందులూ అందించాలనే సంకల్పంతో ఈకార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. 517 మందికి ఉచిత వైద్య పరీక్షలు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ డి.విజయలక్ష్మి, ఇంకొల్లు ఐసీడీఎస్ సీడీపీవో తిరుమలశెట్టి ఝాన్సీ, ఈఓపీఆర్డీ ఆర్.రమేష్ బాబు, పర్చూరు ఏఎంసీ మాజీ చైర్మన్ జువ్వా శివరాంప్రసాద్, సర్పంచ్ ఈదర సౌందర్య, ఎంపీటీసీ సభ్యురాలు చుక్కా రత్నకుమారి, డాక్టర్ జెస్సీరాణి, డాక్టర్ సురేష్‌కుమార్, ప్రత్యేక వైద్యులు డాక్టర్ శాంతివైష్ణవి, డాక్టర్ నితిన్‌లు పాల్గొన్నారు. రక్తహీనతతో బాధపడే గర్భిణులు, బాలింతలకు అవసరమైన పౌష్టికాహార కిట్లను ఐసీడీఎస్ ద్వారా ఉచితంగా పంపిణీ చేశారు.



కుంకలమర్రులో గర్భిణులకు పౌష్టికాహార కిట్లు అందిస్తున్న అధికారులు

Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి. -520001.
Email: arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం పూర్వపు ఆంధ్రాబ్యాంక్/ కార్పొరేషన్ బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అస్సెట్ రికవరీ బ్రాంచ్, విజయవాడకు బదలాయించబడినవి.

[illegible] ఇ-వేలం ద్వారా ది 27-10-2023 న [illegible]

ఇ-వేలం తేది & సమయం : 27-10-2023, మధ్యాహ్నం 12.00 గం.ల నుండి సాయంత్రం గం.05.00 ల వరకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరు తేది : ఇ-వేలం ప్రారంభానికి ముందు వరకు

ఋణగ్రహీత(లు)/ సహహామీదారు(లు) / తనఖాదారు (లు)/ హామీదారు (లు), బకాయి మరియు రిజర్వు ధర , ధరావత్తు వివరములు దిగువ తెలుపబడినవి

1) ఋణగ్రహీత(లు)/ సహహామీదారు(లు) / తనఖాదారు (లు)/ హామీదారు (లు) : మెస్సర్స్ శ్రీ చంద్ర ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రైయిటర్ : వేమల ఏడుకొండలు, డి.నెం.19-9-176, [illegible] నగర్, గుంటూరు-522001. 2. వేమల ఏడుకొండలు, (ప్రొప్రైయిటర్), తండ్రి : చంద్రరావు, [illegible] గుంటూరు-522018. 3. [illegible] (హామీదారు), [illegible] 4. వేమల సురేష్ బాబు, తండ్రి : చంద్రరావు, (హామీదారు), [illegible] 5. [illegible] (హామీదారు), [illegible] 6. [illegible] (హామీదారు), [illegible] 7. [illegible] (హామీదారు), [illegible] గుంటూరు-522002.

[illegible]

రిజర్వు ధర : రూ.73,40,000/-	ధరావత్తు : రూ.7,34,000/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.73,400/-

ఆస్తి-2 : [illegible]

రిజర్వు ధర : రూ.14,80,000/-	ధరావత్తు : రూ.1,48,000/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.14,800/-

ఆస్తి-3 : [illegible]

రిజర్వు ధర : రూ.11,09,000/-	ధరావత్తు : రూ.1,10,900/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.11,090/-

ఆస్తి-4 : [illegible]

రిజర్వు ధర : రూ.27,72,000/-	ధరావత్తు : రూ.2,77,200/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.27,720/-

ఆస్తి-5 : [illegible]

రిజర్వు ధర : రూ.42,69,000/-	ధరావత్తు : రూ.4,26,900/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.42,690/-

ఆస్తి-6 : [illegible]

రిజర్వు ధర : రూ.39,64,000/-	ధరావత్తు : రూ.3,96,400/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.39,640/-

ఆస్తి-7 : [illegible]

రిజర్వు ధర : రూ.11,47,000/-	ధరావత్తు : రూ.1,14,700/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.11,470/-

2) ఋణగ్రహీత(లు)/ సహహామీదారు(లు) / తనఖాదారు (లు)/ హామీదారు (లు) : [illegible]

ఆస్తి-1 : [illegible]

రిజర్వు ధర : రూ.10,94,000/-	ధరావత్తు : రూ.1,09,400/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.11,000/-

ఆస్తి-2 : [illegible]

రిజర్వు ధర : రూ.10,94,000/-	ధరావత్తు : రూ.1,09,400/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.11,000/-

ఆస్తి-3 : [illegible]

రిజర్వు ధర : రూ.10,94,000/-	ధరావత్తు : రూ.1,09,400/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.11,000/-

ఆస్తి-5 : [illegible]

రిజర్వు ధర : రూ.10,94,000/-	ధరావత్తు : రూ.1,09,400/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.11,000/-

3) ఋణగ్రహీత(లు)/ సహహామీదారు(లు) / తనఖాదారు (లు)/ హామీదారు (లు) : [illegible]

రిజర్వు ధర : రూ.71,06,000/-	ధరావత్తు : రూ. 7,10,600/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.71,060/-

4) ఋణగ్రహీత(లు)/ సహహామీదారు(లు) / తనఖాదారు (లు)/ హామీదారు (లు) : [illegible]

[illegible] ఉప్పుండ్ బేటు పై వడ్డీతో పాటు మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి యొక్క వివరణ: ఆస్తి నెం. 8: [illegible] డి.నెం. 1208/4, పట్టా నెం. 1247 [illegible] ఆస్తి : మొత్తం 600.00 చ.గజాలు అందులో 488.88 చ.గజాలు మాత్రమే. (వాల్యూషన్ ప్రకారం) హద్దులు : తూర్పు : [illegible] పడమర : [illegible] ఉత్తరం : రోడ్డు, డాక్యుమెంట్ నెం. 9111/2016. కోఆర్డినేట్స్: లాటిట్యూడ్: 16.272236, లాంగిట్యూడ్: 80.460592

రిజర్వు ధర : రూ.37,40,000/-	ధరావత్తు : రూ. 3,74,000/-	బిడ్ పెంపుదల మొత్తం : 37,400/-

5) ఋణగ్రహీత(లు)/ సహహామీదారు(లు) / తనఖాదారు (లు)/ హామీదారు (లు) : [illegible]

రిజర్వు ధర : రూ.51,61,000/-	ధరావత్తు : రూ. 5,16,100/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.51,610/-

6) ఋణగ్రహీత(లు)/ సహహామీదారు(లు) / తనఖాదారు (లు)/ హామీదారు (లు) : [illegible]

రిజర్వు ధర : రూ.5,66,36,000/-	ధరావత్తు : రూ. 56,63,600/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.5,66,360/-

పైన తెలిపిన ధర ప్లాంట్ & మెషినరీతో కలిపి

ఆస్తి నెం.2 : [illegible]

రిజర్వు ధర : రూ.63,36,000/-	ధరావత్తు : రూ.6,33,600/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.63,360/-

ఆస్తి నెం.3 : [illegible]

రిజర్వు ధర : రూ.55,00,000/-	ధరావత్తు : రూ.5,50,000/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.55,000/-

7) ఋణగ్రహీత(లు)/ సహహామీదారు(లు) / తనఖాదారు (లు)/ హామీదారు (లు) : [illegible]

రిజర్వు ధర : రూ.68,42,000/-	ధరావత్తు : రూ.6,84,200/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.68,420/-

ఆస్తి నెం.2 : [illegible]

రిజర్వు ధర : రూ.47,25,000/-	ధరావత్తు : రూ.4,72,500/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.47,250/-

8) ఋణగ్రహీత(లు)/ సహహామీదారు(లు) / తనఖాదారు (లు)/ హామీదారు (లు) : [illegible]

రిజర్వు ధర : రూ.1,38,67,325/-	ధరావత్తు : రూ.13,86,733/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.1,38,673/-

9) ఋణగ్రహీత(లు)/ సహహామీదారు(లు) / తనఖాదారు (లు)/ హామీదారు (లు) : [illegible]

రిజర్వు ధర : రూ.1,09,03,000/-	ధరావత్తు : రూ.10,90,300/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.1,09,030/-

ఆస్తి-2 : [illegible]

రిజర్వు ధర : రూ.34,20,000/-	ధరావత్తు : రూ.3,42,000/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.34,200/-

ఆస్తి నెం. 3: [illegible]

రిజర్వు ధర : రూ.93,96,000/-	ధరావత్తు : రూ.9,39,600/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.93,960/-

ఆస్తి నెం. 4: [illegible]

రిజర్వు ధర : రూ.25,65,000/-	ధరావత్తు : రూ.2,56,500/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,650/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ www.unionbankofindia.co.in నందు చూడగలరు. [illegible] లిస్ట్ పరిశీలన కోసం Mail ID : arb.vijayawada@unionbankofindia.bank లలో సంప్రదించవలెను.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
[illegible] సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6)/రూలు 9(1) క్రింద [illegible] నోటీసుగా పరిగణించవలెను.

తేది : 06-10-2023, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్, విజయవాడ

ఆటో డ్రైవర్‌లకు అండగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం

- రూ.10వేల ఆర్థిక సాయంతో డ్రైవరన్నలకు భరోసా
- రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు



ఆటో డ్రైవర్‌లు నిర్వహిస్తున్న ర్యాలీలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు

రేపల్లె: ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలు చేర్చుతూ తమ బతుకు బండిలాగడానికి ఇబ్బందులు పడుతున్న డ్రైవర్ అన్నకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. వైఎస్సార్ వాహన మిత్రలో లబ్ధి పొందిన ఆటో డ్రైవర్‌ల ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటరులోని ఆటోస్టాండ్ వద్ద మంగళవారం నిర్వహించిన వివిధ కార్యక్రమాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదోసారి ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున రూ.275.93 కోట్లు నేరుగా వారి ఖాతాలలో జమ చేశారన్నారు. నేటి వరకు ఒక్కొక్క ఆటో డ్రైవర్ రూ.50వేల ఆర్థిక సాయం పొందారని గుర్తుచేశారు. ఆటో డ్రైవర్‌లు తమ వాహనాలను ఇన్స్యూరెన్స్‌లు చేయించుకోవటంగాని, మంచి కండీషన్‌లో ఉంచుకునేందుకు ఈ మొత్తం ఉపయోగించుకోవచ్చన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న ఉపకారానికి నిరంతరం అండగా ఉండాలని, జగనన్నను మరోమారు ఆశీర్వదించాలని కోరారు. ఆటో డ్రైవర్‌లు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. తొలుత బస్టాండ్ సెంటర్‌లోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిజాంపట్నం నుంచి ప్రారంభమైన ర్యాలీ రేపల్లె పట్టణంలోని పార్టీ కార్యాలయం వరకు సాగింది. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్మన్ కట్టా మంగ, వైస్ చైర్మన్‌లు గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్త, వైఎస్సార్ సీపీ నాయకులు, ఆటోడ్రైవర్‌లు తదితరులు పాల్గొన్నారు.



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆటోల డ్రైవర్‌లు

నిరుద్యోగులకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది

రేపల్లె: ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం అండగా నిలిచి ఆర్థిక భరోసా కల్పిస్తుందని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. ఎస్సీ, ఎస్టీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో పట్టణంలోని సీతారామ యోగిని కల్యాణ మండపంలో ఎస్సీ, ఎస్టీ యువతకు పరిశ్రమలపై మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. పరిశ్రమలకు అనువుగా ఉన్న ప్రాంతాలలో పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ సమస్య పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ నేషనల్ ప్రెసిడెంట్ డేవిడ్ బెర్నార్డ్ పాల్గొని ఎస్సీ, ఎస్టీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ నేషనల్ బాపట్ల జిల్లా అధ్యక్షుడుగా రెబ్బా భూషణరావు ఎన్నుకున్నారు. సమావేశంలో పలువురు బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో కనీస వసతులు కరువు

రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు పద్మావతి



విద్యార్థులతో మాట్లాడుతున్న కమిషన్ సభ్యురాలు పద్మావతి

మేదరమెట్ల: ప్రైవేటు పాఠశాలల్లో కనీస వసతులు లేకుంటే తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించవద్దని ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు. కొరిశపాడు మండలం మేదరమెట్లలోని అంగన్‌వాడీ, ప్రైవేటు పాఠశాలను ఆమె మంగళవారం పరిశీలించారు. గ్రామంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలు తక్కువగా ఉన్నారని ఆ కేంద్రాన్ని మరో కేంద్రంతో కలిపి విధులు నిర్వహించాలని పీడీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా అందిస్తున్నారా లేదా అని తల్లులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని తమ్మవరం రోడ్డులోగల నాగార్జున స్కూల్‌ను పరిశీలించారు. స్కూల్‌లో కనీస సౌకర్యాలు కూడా లేనట్లు గుర్తించారు. విద్యార్థులు మాత్రం అధిక సంఖ్యలో ఉన్నా వారికి బాత్‌రూమ్‌లు లేవని, వర్షం కురిస్తే పిల్లలు తడిచేవిధంగా రేకుల షెడ్లు ఉన్నాయన్నారు. ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయులు కనీసం వారి విద్యార్హతలను తెలియజేసేందుకుగాని, బస్సుల ఫిట్‌నెస్ పత్రాలు కానీ లేవన్నారు. ఫీజుల వివరాలను నోటీస్ బోర్డులో ఎందుకు ఉంచలేదని వారిని ప్రశ్నించారు. పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓకు ఆమె సూచించారు. మేదరమెట్ల జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం బీ.అంజయ్య ఉన్నారు.

క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్

బాపట్లటౌన్: క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ హెచ్చరించారు. మంగళవారం జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ఐసీసీ వన్డే క్రికెట్ ప్రపంచ కప్ జరుగుతున్న తరుణంలో క్రికెట్ బెట్టింగ్ ముఠాలు అమాయక ప్రజలను మోసం చేసే అవకాశం ఉందని అన్నారు. వారి మాయలో పడి యువత బెట్టింగ్ ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉందని అన్నారు. బెట్టింగ్ ముఠాలపై నిఘా ఉంచాలన్నారు. ఎవరైనా బెట్టింగ్‌కు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలన్నారు. రౌడీలు, సస్పెక్ట్‌లపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. వారు నేరాలకు పాల్పడకుండా ముందస్తుగా బైండోవర్ చేయాలన్నారు. జిల్లాలోకి గంజాయి, డ్రగ్స్ ప్రవేశించకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కేసుల దర్యాప్తులో ప్రధానమైన కేసుల్లో నిందితులకు జైలు శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకున్న చీరాల పట్టణ-2 పోలీస్‌స్టేషన్ సీఐ జి.సోమశేఖర్, చీరాల రూరల్ సర్కిల్ సీఐ ఎ.మల్లికార్జునరావు, చీరాల పట్టణ-2 పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ బి.శ్రీనివాసరావు, ఐటీ కోర్, డీసీఆర్‌బి విభాగాల్లో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కానిస్టేబుళ్లు డి.సురేష్, శివప్రసాద్‌లను అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, బాపట్ల, చీరాల, రేపల్లె డీఎస్పీలు టి.వెంకటేశ్వర్లు, ఎస్.ప్రసాదరావు, టి.మురళీకృష్ణ, ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ ఏవీ రమణ, ఏఆర్ డీఎస్పీ ఎండీహెచ్ ప్రేమ్‌కుమార్, ఎస్‌బీ సీఐ వి.సూర్యనారాయణ, డీసీఆర్‌బి సీఐ పి.బాలమురళీకృష్ణ, జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఎస్ పథకం ద్వారా ఆడ దూడల జననం



దూడను పరిశీలిస్తున్న ఏడీ మోహనరావు

అద్దంకి: పెయ్య దూడల ఉత్పత్తి పథకం ట్రిపుల్ ఎస్ (సెక్స్ సార్టెడ్ సెమన్) ద్వారా గేదెలు ఆడ దూడలు ఈనినట్లు పశుసంవర్ధక శాఖ అద్దంకి ఏడీ మోహనరావు చెప్పారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ లింగ నిర్ధారిత వీర్యం ద్వారా నూటికి నూరు శాతం పెయ్యదూడలు మాత్రమే పుట్టే విధంగా సెమన్ (వీర్యం)ను పశుసంవర్ధక శాఖ ద్వారా ప్రభుత్వం తయారు చేయించి పశుపోషకులకు అతి తక్కువ ధరకే అందించిందన్నారు. మండలంలోని 20 గేదెలకు ఈ సెమన్‌ను ఇవ్వగా మొదటగా పట్టణంలోని గొర్లమిట్టకు చెందిన నరిశెట్టి శ్రీనివాసులు, నర్రావారిపాలేనికి చెందిన నర్రా శ్రీనివాసులు గేదెలు ఆడ దూడలను ఈనాయని చెప్పారు. పథకం విజయవంతమైనందని చెప్పారు. మిగిలిన గేదెలు కూడా ఆడదూడలనే ఈనుతాయనే నమ్మకం రైతులకు కలిగించామని చెప్పారు.

కుక్కను తప్పించబోయి ఆటో బోల్తా

వ్యక్తి మృతి, ఇద్దరికి గాయాలు

కారంచేడు: అడ్డుగా వచ్చిన కుక్కను తప్పించబోయిన ఆటో అదుపుతప్పి బోల్తా పడటంతో ఒక వ్యక్తి మృతి చెందగా, మరో ఇద్దరికి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటన కారంచేడు సమీపంలో మంగళవారం జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. సంతమాగులూరు మండలం కొప్పరం గ్రామానికి చెందిన కోటేశ్వరరావు (55) మరో ఇద్దరు కలసి బాపట్ల మండలం వెదుళ్లపల్లిలో జరిగిన బంధువుల వేడుకకు వెళ్లి తిరిగి గ్రామానికి వస్తున్నారు. ఈక్రమంలో వాడరేవు-పిడుగురాళ్ల ప్రధాన రహదారిలో కారంచేడు లూర్దుమాత దేవాలయం సమీపంలో కుక్క అడ్డురావడంతో దానిని తప్పించబోయి ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. కోటేశ్వరరావుకు తీవ్ర గాయాలు కావడంతో అతనిని వెంటనే గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

కార్తికేయుని సేవలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్యామలరావు



మోపిదేవి(అవనిగడ్డ): స్థానిక శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె.శ్యామలరావు కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. తొలుత ఆలయ ప్రదక్షిణ చేసిన ఆయన పుట్టలో పాలుపోసి మొక్కుబడి చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు వెంకటేశ్వరావు, ప్రసాద్‌శర్మ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్యామలరావుకు ఆలయ ఏసీ ఎన్.ఎస్.చక్రధరరావు స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదాలు అందించి సత్కరించారు. ఆలయ సూపరింటెండెంట్ బొప్పన సత్యనారాయణ, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

సాగరతీరంలో పోలీసుల మాక్‌డ్రిల్



కోడూరు(అవనిగడ్డ): ఉగ్రవాదులు, తీవ్రవాదులు చొరబడినప్పుడు, వారి ఆచూకీని కనిపెట్టేందుకు చేపట్టాల్సిన చర్యలపై మండలంలోని హంసలదీవి సాగరతీరం వెంట పోలీసులు మంగళవారం మాక్‌డ్రిల్ చేపట్టారు. డిఫెన్స్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తీరంలో సాగర్ కవచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ ట్రైనింగ్ సెంటర్ డీఎస్పీ కె.రమేష్‌బాబు ఆధ్వర్యంలో పాలకాయతిప్ప మెరైన్ సీఐ పవన్‌కిషోర్ పర్యవేక్షణలో 150 మంది పోలీసులు కోడూరు, నాగాయలంక మండ లాల్లోని తీరప్రాంత గ్రామాల్లో పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు. ఉగ్రవాదులు, తీవ్రవాదుల రూపంలో కోస్ట్‌గార్డు సిబ్బంది గ్రామాల్లోకి చొరబడగా, వారిని గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక పడవల ద్వారా సముద్రమార్గం వెంట సంచరించారు. సముద్రంలో వేటాడుతున్న పడవులను తనిఖీ చేశారు. పాలకాయతిప్ప, హంసలదీవి, ఉల్లిపాలెం, రామ కృష్ణాపురం గ్రామాల్లో పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. వాహనాలను తనిఖీ చేయడంతో పాటు అపరచితల వ్యక్తుల వివరాలను సేకరించారు. వేటకు వెళ్లిన మత్స్యకారుల ఐడీ కార్డులను పరిశీలించడంతో పాటు వారికి కూడా అనుమానితులను గుర్తించే ప్రక్రియపై అవగాహన కల్పించారు. బుధవారం కూడా ఈ మాక్‌డ్రిల్ కొనసాగుతుందని సీఐ తెలిపారు.

రద్దీ ఎంతున్నా.. గంటన్నరలో దుర్గమ్మ దర్శనం

- దేవదాయ శాఖ స్పెషల్ సీఎస్ కరికాలవలవన్
- దసరా ఉత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష
- క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న దేవదాయ శాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవన్, కలెక్టర్ ఢిల్లీరావు, సీపీ టి.కె.రాణా, వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై ఈ నెల 15 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించే దసరా మహోత్సవాలకు విచ్చేసే భక్తుల రద్దీ ఎంత ఎక్కువగా ఉన్నా, గంట నుంచి గంటన్నర లోపే దుర్గమ్మ దర్శనం కలిగేలా ఏర్పాట్లు చేస్తున్నామని దేవదాయ శాఖ స్పెషల్ సీఎస్ కరికాలవలవన్ పేర్కొన్నారు. దసరా ఉత్సవాల ఏర్పాట్లపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, పోలీస్ కమిషనర్ టి.కె.రాణా, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితిసింగ్, దుర్గగుడి ఈఓ భ్రమరాంబ, దసరా ఫెస్టివల్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్, డీసీపీ విశాల్‌గున్నీ, రెవెన్యూ, పోలీసు అధికారులతో ఆయన మంగళవారం సమావేశమ య్యారు. బ్రాహ్మణ వీధిలోని దుర్గగుడి బోర్డు మీటింగ్ హాల్‌లో సమావేశం జరిగింది. దసరా ఉత్సవాలకు దేవస్థానం చేస్తున్న ఏర్పాట్లు, పోలీసు, రెవెన్యూ శాఖలు తీసుకున్న భద్రతాచర్యలపై అధికారులు చర్చించారు. గత ఏడాది ఉత్సవాల్లో ఎదురైన లోటుపాట్లను ఈ ఏడాది పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పెషల్ సీఎస్ కరికాలవలవన్ సూచించారు. గతేడాది ఉత్సవాల్లో ఏ రోజు ఎంత మంది భక్తులు అమ్మవారి దర్శనం చేసుకున్నారు, ఈ ఏడాది భక్తుల రద్దీ పెరిగితే తీసుకోవాల్సిన చర్యలపై రెండు గంటల పాటు సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం మీడియా సమావేశంలో కరికాలవలవన్ మాట్లాడారు.

క్యూలైన్ ద్వారానే భక్తులకు అనుమతి

వినాయకుడి గుడి నుంచి ప్రారంభమ్యే క్యూలైన్ ద్వారానే భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతిస్తామని దేవదాయ శాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవన్ ప్రకటించారు. భవానీపురం, కుమ్మరిపాలెం వైపు నుంచి వచ్చే భక్తులను ఫుట్‌బ్రిడ్జి ద్వారా టోల్‌గేట్ వద్ద క్యూలైన్‌లోకి అనుమతిస్తామని పేర్కొన్నారు. భక్తుల రద్దీ పెరిగితే వీఎంసీ కార్యాలయం ఎదుట చేసిన హోల్డింగ్ పాయింట్లకు మళ్లిస్తామన్నారు. భక్తులు అక్కడ వేచి ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలి పారు. సర్వ దర్శనం క్యూలైన్‌లో వచ్చే భక్తులు ఒక వేళ టికెట్లు కొనుగోలు చేయాలని భావిస్తే వారికి అందుబాటులో ఉండేలా మార్గమధ్యంలో ఐదు టికెట్ కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. సర్వ దర్శనానికి రెండు లైన్లతో పాటు మొత్తం ఐదు క్యూ లైన్లను ఏర్పాటు చేశామని వివరించారు. అమ్మవారి దర్శనం పూర్తయిన తర్వాత మహా మండపం, మల్లేశ్వర స్వామి ఆలయం మెట్ల మార్గం ద్వారా భక్తులు కొండ దిగువకు చేరుకుంటారని, మహా మండపం ఎదుట అమ్మవారి అన్న ప్రసాదం పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. అక్కడి నుంచి ముందుకు వెళ్లిన తర్వాత కొబ్బరి కాయలు కొట్టే కౌంటర్, లడ్డూ ప్రసాద విక్రయ కౌంటర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

స్నాన ఘాట్లలో ప్రత్యేక ఏర్పాట్లు

భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు స్నాన ఘాట్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని దేవదాయ శాఖ స్పెషల్ సీఎస్ కరికాలవలవన్ తెలిపారు. పున్నమి, భవానీఘాట్, సీతమ్మవారి పాదాలు, మోడల్ గెస్ట్ హౌస్ ఘాట్ వద్ద 710 షవర్లు ఏర్పాటు చేశామన్నారు. స్నానఘాట్ల వద్ద భక్తులు దుస్తులు మార్చుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆయా స్నాన ఘాట్లతో పాటు సీతమ్మ వారి పాదాల వద్ద ఏర్పాటు చేసే కేశ ఖండనశాలలో 250 మంది నాయీ బ్రాహ్మణులను అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. రైల్వే స్టేషన్, బస్టాండ్ నుంచి వచ్చే భక్తుల కోసం ప్రత్యేకంగా క్లోక్‌రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆయా ప్రాంతాల్లో 150కి పైగా మొబైల్ టాయిలెట్లను అందుబాటులో ఉంచామని వివరించారు. క్యూలైన్ మార్గంలో వైద్య శిబిరంతో పాటు పలు ప్రాంతాల్లో మొబైల్ మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. చంటి పిల్లల కోసం పాలు, బిస్కెట్లు, చిన్నారులకు మజ్జిగ పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, 30 లక్షల వాటర్ ప్యాకెట్లను భక్తులకు అందించేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. 1500 సిబ్బందితో 24 గంటలూ పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తామన్నారు. మూలా నక్షత్రం రోజు భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని నిర్ణయించామన్నారు. ఆ రోజు 22 గంటల పాటు అమ్మవారి దర్శనం కల్పించేందుకు ఆలయ అధికారులతో చర్చించామన్నారు. ఘాట్‌రోడ్డుపై కొండ రాళ్లు జారిపడకుండా ప్రత్యేక నిపుణుల బృందం పర్యవేక్షిస్తుందన్నారు. 23వ తేదీ సాయంత్రం తెప్పోత్సవంతో దసరా ఉత్సవాలు పూర్తవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ప్రసాద్, ఏసీపీలు హనుమంతరావు, రామచంద్రరావు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఉత్సవ ఏర్పాట్ల పరిశీలన

దసరా ఉత్సవాలను పురస్కరించుకుని చేస్తున్న ఏర్పాట్లను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కెనాల్ రోడ్డు, సీతమ్మ వారి పాదాలు, రథం సెంటర్, దుర్గాఘాట్ ఎదుట కొండ రాళ్లు పడిన ప్రదేశంతో పాటు ఘాట్‌రోడ్డు క్యూలైన్లను దేవదాయ శాఖ స్పెషల్ సీఎస్ కరికాలవలవన్, కలెక్టర్ ఢిల్లీరావు, సీపీ టి.కె.రాణా, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈఓలు భ్రమరాంబ, కె.ఎస్.రామారావు, పాలక మండలి సభ్యులు, ఆలయ ఈఈలు కోటేశ్వరరావు, ఎల్.రమాదేవి పర్యటించారు.

ఆధునిక టెక్నాలజీతో రీ సర్వే



మాట్లాడుతున్న జేసీ జి.రాజకుమారి

- పూర్తి అవగాహన ఏర్పరచుకోండి
- యంత్రాంగానికి జేసీ జి.రాజకుమారి దిశ-నిర్దేశం

గుంటూరు వెస్ట్: రాష్ట్ర ప్రభుత్వం భూముల సమస్యలు శాశ్వత పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి రీ సర్వే నిర్వహిస్తున్నామని జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో నిర్వహించిన రిజిస్ట్రేషన్ శాఖాధికారుల సమావేశంలో జేసీ మాట్లాడుతూ రీ సర్వే భూములపై అధికారులు పూర్తి అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో సంబంధిత ఆస్తులను సమీప గ్రామ, వార్డు సచివాలయాల్లోనే చేసుకోచవచ్చన్నారు. రిజిస్ట్రేషన్ అయిన 20 నిముషాల్లోనే వెబ్‌ల్యాండ్‌లో సదరు వ్యక్తి వివరాలు చూసుకోవచ్చన్నారు. అంతే కాకుండా భూములు రిజిస్ట్రేషన్ అయిన వెంటనే నేరుగా పట్టాదారు పాస్ బుక్ ప్రింటింగ్‌కు వెళ్లి కక్షిదారుని ఇంటి చిరునామాకే వస్తుందన్నారు. కొన్ని భూములకు సబ్ డివిజన్ అవసరమన్నారు. ఉదాహరణకు ఒక వ్యక్తికి ఎకరా భూమి ఉంటే అందులో సగభాగం అమ్మాలనుకుంటే ముందుగా సబ్ డివిజన్ చేసుకోవాలని చెప్పారు. దీనివల్ల భవిష్యత్‌లో హద్దుల వివాదం, భూ వివాదాలు ఉండవని తెలిపారు.

ఎన్నో భూ సమస్యలకు పరిష్కారం

స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ వందేళ్ల తర్వాత భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంతో చాలా సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఇప్పటికే ఆధునిక పరిజ్ఞానంతో సామాన్యునికి సైతం అర్థమయ్యే విధంగా రీ సర్వే చాలా గ్రామాల్లో పూర్తి చేశారని తెలిపారు. దీనికి సంబంధించి రిజిస్ట్రేషన్ శాఖ పూర్తి సహకారమందిస్తుందన్నారు. సమావేశంలో డీఆర్వో చంద్రశేఖరరావు, గుంటూరు, పల్నాడు జిల్లాల రిజిస్ట్రార్లు డి.శైలజ, ఏవీఆర్‌కే ప్రసాద్, సబ్ రిజిస్ట్రార్లు పాల్గొన్నారు.

నేటి నుంచి పెదకాకాని శివాలయంలో పవిత్రోత్సవాలు

మూడు రోజులపాటు నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం

పెదకాకాని: శివాలయంలో పవిత్రోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావులు తెలిపారు. ఈనెల 11వ తేది నుంచి 13వ తేదీ వరకూ మూడు రోజుల పాటు శైవాగమభీష్మ, నవశతాధిక ప్రతిష్టాపనాచార్య బ్రహ్మశ్రీ మామిళ్లపల్లి మృత్యుంజయ ప్రసాద శివాచార్య వారి ప్రధానాచర్యత్వవములు నిర్వహించడం జరుగుతుందన్నారు. గురువారం 10:59 గంటలకు దేవతామూర్తులకు పవిత్రాలు సమర్పణ జరుగుతుందన్నారు. తెనాలి పట్టణ వాస్తవ్యులు నేలవెల్లి కోటేశ్వరి కుటుంబం ద్రవ్య సహకారంతో ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పవిత్రోత్సవాలు తొలిరోజు మంగళవారం ఉదయం 7 గంటలకు చతుర్వేదపారాయణ, 8 గంటలకు పవిత్రాలు గల వెదురు పేటికలతో ఆలయ యజ్ఞశాల ప్రదక్షిణ పూర్వకంగా యాగశాల ప్రవేశం శివానుజ్ఞ శ్రీ విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యపూజ, ప్రాశన, రక్షాసూత్రపూజ, ధారణ, బుత్విగర్వరణ, దీక్షాధారణ, అఖండ దీపస్థాపన, యాగేశ్వర కుంభస్థాపన, పూజ, వాస్తు కుంభస్థాపన, పూజ, వాస్తు శాంతిహోమం, బలి, పర్యాగ్నికరణ, బలిహరణ, తీర్థ ప్రసాద వినియోగం జరుగుతుందన్నారు. సాయంత్రం 5 గంటలకు మృత్సంగ్రహణంతో పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. అధికసంఖ్యలో భక్తులు మూడు రోజుల పవిత్సోత్సవాల పూజల్లో పాల్గొని స్వామివారి కృపాకటాక్షములకు పాత్రులు కావాలని ఆలయ ఏసీ ఎన్.శ్రీనివాసరెడ్డి కోరారు.

దుర్గమ్మను దర్శించుకున్న ఈఓ రామారావు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గగుడి ఈఓగా నియమితులైన కాళహస్తి ఆర్డీఓ కె.ఎస్.రామారావు మంగళవారం దుర్గమ్మను దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ఆయనకు ఆలయ ఏఈఓ చంద్రశేఖర్, ఆలయ వైదిక కమిటీ సభ్యులు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం రామారావును వేద పండితులు ఆశీర్వదించగా, ఏఈఓ చంద్రశేఖర్ అమ్మవారి చిత్రపటం, ప్రసాదా లను అందజేశారు. అనంతరం పాత మెట్ల సమీపంలోని ఈఓ చాంబర్‌కు చేరుకున్న కె.ఎస్.రామారావు, దసరా ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న దేవదాయ శాఖ స్పెషల్ సీఎస్ కరికాలవలవన్‌ను కలుసుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, సీపీ టి.కె.రాణా, అధికారులతో కలిసి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించే కార్యక్రమంలో పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక



ఎంపికైన జట్టుతో ఉపాధ్యాయులు

మంగళగిరి: నగర పరిధిలోని చినకాకాని ముప్పవరపు సరోజనమ్మ, రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా కబడ్డీ పోటీలకు జట్టును ఎంపిక చేశారు. 67వ ఎస్‌జీఎఫ్ అండర్- 14 బాల బాలికల కబడ్డీ పోటీలకు జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థుల నుంచి జట్టును ఎంపిక చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.శాంతమ్మ, పీఎంసీ చైర్మన్ కె.ఉమామహేశ్వరరావు, వైస్ చైర్మన్ నాగజ్యోతి, నియోజకవర్గ ఆటల పోటీల కో-ఆర్డినేటర్ బి.రమేష్‌బాబు, మండల కో-ఆర్డినేటర్‌లు ఎస్.రవి, ఎం.రవి, సాంబశివరావు, దాసరి భాస్కరరావు పాల్గొన్నారు.

12న జగనన్న కాలనీల్లో గృహప్రవేశాలు

మేడికొండూరు: మండల పరిధిలోని పేరేచర్ల కైలాసగిరి కొండ సమీపంలో నూతనంగా నిర్మించిన జగనన్న కాలనీ నూతన గృహ ప్రవేశాలు ఈనెల 12న ప్రారంభించనున్నట్లు హౌసింగ్ పీడీ వేణుగోపాల్ మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాద్, గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు, రాజ్య సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, ఉమ్మడి జిల్లాల జిల్లాపరిషత్ చైర్మన్ కత్తెర హెనిక్రిస్టినా, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకరరావు, తహసీల్దారు శ్రీనివాసశర్మ, ఎంపీపీ మన్నవ స్వప్నరాజేష్, హౌసింగ్ ఏఈ దివ్య పాల్గొన్నారు.